# నమ్మి చెడని వారు

వి వి యస్. రామదాసు



"ఈడొచ్చిన వయసు పిల్లని ఇంట్లో ఉంచుకోటం మంచిదికాదు" అన్నాడు పాపారావు భుక్తాయాసం తీర్చుకోడానికి వాలు కుర్చీలో కూర్చుంటూ

"ఒకనాటిది గొడవ ఏదండీ ఇంతకీ వసంత వయసుపిల్ల ఎలా అవుతుందీ అది ఐదేళ్ళ పిల్లగా ఉన్నప్పటినుంచి మన ఇంటిలోనే మసలుతున్నదికదా" అంది నాంచారమ్మ వాలు కుర్చీ ప్రక్క నేలమీద చతికిలపడుతూ

"అయినా నన్నడిగి నా కిష్టంలేదని చెప్పినా ఇలాంటి పనులే చేస్తావు" అని విసుక్కున్నాడు పాపారావు

"అడగడానికి వ్యవధి లేకపోయిందండీ గంగమ్మగారు తిరుపతి వెళ్తూ హఠాత్తుగా వచ్చారు. మీరు ఇంట్లో లేరు, అంగట్లో ఉన్నారాయె" అన్నది నాంచారమ్మ నచ్చచెబుతున్న ధోరణిలో

అతనికి తెలుసు తన భార్యమాట తాను కాదంటే ఇంట్లో అద్దెకున్న మూడు కుటుంబాల వారికి మాత్రమేకాక, వీధిలో ఉన్నవారికీ తన బట్టల కొట్టు వరుసలో ఉన్న మిగతా వర్తకులు అందరికీ తెలుసునని అతనికి తెలుసు

"అంతగా తిరుపతివెళ్తే భక్తురాలు కూతుర్ని కూడా తీసుకు వెళ్ళవచ్చుకదా?"

"ఏమో, నాకు గంగమ్మగారి దగ్గర అంత చనువులేదు ఆవిడ వంట చేస్తున్నవాళ్ళ దగ్గర నెలలు అయిపోయాక రమ్మన్నారు"

"అయితే ఇంతమంది ఉండగా మనమే దొరికామా పిల్లను అప్పచెప్పడానికి?"

"మనమంటే గంగమ్మగారికి చాల భరోసా ఎదిగిన పిల్లను ఇంకొకరి ఇంట్లో విడిచి పెట్టాలంటే ఎంతో నమ్మకం ఉండాలి"

"నా మనసు ఎలాంటిదనుకుంటున్నావో ఒకసారి ఆలోచించావా?"

"ఎందుకు ఎస్తాయి? వసంత మన కూతురు లాంటిది మరిచిపోయారా అయిదేళ్ళ కితంవరకూ వసంత మీ ఒళ్ళో కూర్చుని ఆడుకొనేది."

"అప్పటి సంగతివేరు అప్పుడు వసంత చిన్నపిల్ల. ఇంకా వ్యక్తురాలు కాలేదు ఈడొచ్చిన పిల్ల వారం రోజులు మన ఇంట్లో పడుకుంటే నలుగురూ ఏమంటారు?"

"ఏమీ అనరు అయినా ఏం భయపడుతున్నారండీ మీరు?"

పాపారావుకి కొన్ని అంశాలమీద మాట పడటం ఎవరైనా అతణ్ణి భయస్థుడంటే అవమానించినట్లు బాధ పడతాడు ఇంతవరకు కోపంగా మాట్లాడిన వాడల్లా పిల్లిలా అయిపోయి, "భయపడడంకాదు నాంచారీ ఎదిగిన పిల్ల ముందుగదిలో ఒక్కర్తే పడుకుంటుందా మనం గాఢ నిద్రలో ఉండగా ఎక్కడికైనాపోతే ఏం చేయగలం?" అన్నాడు

"మీ కా భయం అక్కరలేదు ముందు గదిలో నేను మంచం వేసుకుని నా మంచం పక్కనే మరో మంచంవేసి వసంతను పడుకోమంటాను"

"అయినా నువ్వీ మధ్య మొద్దులా నిద్ర పోతున్నావు"

"అయితే ఒక పని చేస్తాను ముందు గదిలో ఒకటే మంచంవేసి, దానిమీద నేనూ వసంతా పడుకుంటాం"

"ఏమో ఏమి చేస్తావో తెలిసీతెలిని తద్దినం నెత్తిమీద పెట్టుకున్నావు" అన్నాడు పాపారావు విసుక్కుంటూ

"తద్దినం గిద్దినం అనకండి వసంత సినిమాకు వెళ్ళి వచ్చే వేళయింది వింటే బాగుండదు"

"చూశావా మరి తల్లి ఊళ్ళో లేదుకదా అప్పుడే సినిమాలకు తిరుగుతోంది ఒక్కర్తినీ ఎందుకు పంపించావు?"

"ఒక్కర్తినీ పంపలేదండి పొరుగింటి రాధమ్మగారితో పంపించాను"

"ఏమి రాధమ్మగారో, ఏమిటో వాళ్ళిద్దరూ ఎక్కడికి వెళతారో" అన్నాడు పాపారావు

"అర్థంలేని మాటలాడకండి ఏదో నమ్మకస్థులమని మనమీద భరోసావుంచి పిల్లను మన ఇంట్లో ఉంచినంతమాత్రాన చులకనగా మాట్లాడడం బాగులేదు మీ అక్కయ్య కొడుకుని దగ్గర పెట్టుకున్నప్పుడు కూడా మీరు వాడిని మీ దగ్గరకు రానిచ్చేవారుకాదు వాడు తల్లికోసం బెంగ పెట్టుకున్నాడనే వంకతో అక్కయ్య దగ్గరకు దిగబెట్టేశారు మీరింత జాలీ కనికారంలేనివాళ్ళు కనుకనే మీకు పిల్లలు పుట్టడంలేదు" అన్నది నాంచారమ్మ కోపంగా

పాపారావు మనస్సు చివుక్కుమంది నెమ్మదిగా కుర్చీలోంచి లేచి బయటకుపోయాడు వీధి అరుగుమీద కూర్చున్నాడు వీధి అరుగు తటస్థస్థానం లాంటిది అక్కడికి నాంచారమ్మ దాడి చేయదు రాధమ్మ పేరు చెబితే పాపారావు ఆవిధంగా అవడానికి తగినంత కారణం ఉంది

* * *

పాపారావు విశాఖపట్నంలో ఒక బట్టల వ్యాపారస్థుని కొడుకు అతనికి మహారాణిపేటలో నాలుగు వాటాల ఇల్లుంది అతనికి ఇరవయ్యోఏట మేనత్త కూతురైన నాంచారమ్మతో పెళ్ళయింది మేనత్త కొడుకులుగాని, కూతుళ్లుగాని ఆమె ఒక్కర్తిగా మెత్తని యాడు. అప్పటికి నాంచారమ్మకు పదిహేనేళ్ళు.

నాంచారమ్మ కాపురానికి వచ్చిన రెండేళ్లకే పాపారావు తండ్రి చనిపోయాడు. అప్పులులేని బట్టల వ్యాపారం, నెలకు నూటయాభై రూపాయలు అద్దె ఇచ్చే ఇంటినీ తన ఏకైక పుత్రునికి వదిలి పెట్టిపోయాడు. మరో రెండేళ్లకు అతని తల్లి కూడా మరణించింది. అప్పటికి నాంచారమ్మకి పందొమ్మిదేళ్ళు, పాపారావుకి ఇరవైనాలుగు. నాంచారమ్మకి ఒక అక్కయ్యా, ఒక తమ్ముడూ ఉన్నారు. నాంచారమ్మ అక్కయ్య కాపురానికి వెళ్లిన మరుసటి సంవత్సరంనుంచీ పిల్లల్ని కనడం మొదలు పెట్టింది, తనకు కూడా పిల్లలు పుడితే బాగుండు ననిపించింది నాంచారమ్మకు. ఎన్నో నోములు నోపించింది పాపారావు అత్తగారు. సంవత్సరంలో శ్రావణమాసం వచ్చేసరికి నాంచారమ్మ పుట్టిల్లున్న అనకాపల్లి పోయేది. అనకాపల్లిలో పాపారావు మామగారికి బట్టల వ్యాపారం ఉంది.

పాపారావు ఇరవై అయిదవ జన్మ దినోత్సవం జరుపుకొన్న సంవత్సరంలోనే నాంచారమ్మను శ్రావణమాసపు నోములకని అనకాపల్లి తీసుకు పోయారు ఆమెను కన్నవారు.

పాపారావు ఒక నెలరోజులు ఒంటరిగా ఉండ వలసి వచ్చింది. పాపారావు ఇంట్లో తానుకాక మూడు వాటాల వాళ్లున్నారు. పెద్ద వాటా ఆయన ట్రావెలింగ్ కమీషన్ ఏజెంటు. ఆయన భార్యపేరు రాధమ్మ. చిన్న వాటాలో గంగమ్మ అనే వితంతువు తన కూతురు వసంతతో ఉంది. మూడోవాటాలో ఒక స్టూడెంటు ఉండేవాడు.

ఒకనాటి ఉదయం పాపారావు మామూలుగా స్నానంచేసి బట్టలు వేసుకుని అంగడికి పోదామని ఉద్యమిస్తూఉండగా రాధమ్మగారు ఒక కార్డు చేతో పట్టుకుని గదిలో ప్రవేశించారు. అప్పట్లో ఆమె వయస్సు ముప్ఫయిఅయిదు సంవత్సరాలు. "ఈ ఉత్తరం మా అమ్మాయి వ్రాసిందో లేక ఆయన వ్రాశారో కొంచెం చదువుదురూ. నాంచారమ్మఉంటే ఆమె చదివిపెట్టేది. ఆయన వ్యాపారం పనిమీద వూరికెళ్లారు. ఒకవారం రోజులవరకు రారు'' అంటూ ఆ కార్డు పాపారావు చేతికిచ్చింది. అది రాధమ్మ కూతురు లలిత వ్రాసిన ఉత్తరం. శ్రావణ మాసానికి నోములకి తాను రానని, అక్కడ అత్తవారే నోపించుతారనీ వ్రాసింది. చదివి వినిపించాడు.

"పోనీలెండి. ఏంచేస్తాం. అది సరేగాని మీకు హొటలు భోజనం ఎట్లా పడుతుందండీ? మీకభ్యంతరం లేకపోతే నేనే మీ ఇంట్లో వండి పెడతానండి'' అన్నది రాధమ్మ.

"ఎందుకరండీ అంత శ్రమ? గంగమ్మగారు కూడా ఆమాటే అన్నారు. అయినా ఆవిడకి తీరిక ఎక్కడిది? ప్రొద్దున్నే ఆ ఆఫీసరుగా రెవరో ఉన్నారే వారి ఇంట్లో వంట చేయడానికి వెళ్లాలి కదా. అందుచేత నేను వద్దని హొటలుకి పోతున్నాను." అన్నాడు పాపారావు, తాళం గుత్తి తీసుకుంటూ.

"శ్రమ ఏముందండి? ఒకరి కొకరం సాయం చేసుకోకపోతే ఎట్లాగండి ఇరుగు పొరుగువాళ్లం అయిఉండి వంట చేయించుకోడానికి అభ్యంతరం అయితే కనీసం ఉదయంవేళ కాఫీ అయినా ఇవ్వనివ్వండి."

"అది మాత్రం ఎందుకండీ, అంగడికి పోయి కుర్రాడిచేత తెప్పించుకుంటానుకదా'' అన్నాడు పాపారావ్ లేచి నిలబడుతూ.

"కూర్చోండి పాపారావుగారు. ఇప్పుడే కాఫీ తెస్తాను. ఇవ్వాళ్టికైనా త్రాగండి'' అంటూ రాధమ్మ బలవంతం చేసింది.

రెండు నిముషాల్లో రాధమ్మ ఫ్లాస్కుతో తయారైంది. కప్పులో కాఫీపోసి పాపారావుకి అందించే నెపంతో పాపారావు దగ్గరగా నిలుచుంది.

కాఫీ అందించడంలో పాపారావు చేతికి వ్రేళ్ళు తాకించింది. పాపారావుకి ఒళ్లు పులకరించింది. కప్పు అందుకుంటూ ఆమె వైపు చూచాడు. ఆమె అతనివైపు చూసి చిరునవ్వు నవ్వింది.

"కాఫీ చల్లారకముందే రుచి చూడండి'' అంది రాధమ్మ నవ్వుతూనే.

పాపారావు నివ్వెరపోతూ కాఫీ త్రాగడం పూర్తి చేశాడు.

"కాఫీ చాలా బాగుందండి'' అన్నాడు పాపారావు.

"కాఫీ మాత్రమేనా?'' అంది రాధమ్మ ప్రోత్సహించే కంఠంతో.

"కాదు. మీరు మరీ బాగున్నారు'' అన్నాడు పాపారావు తన ధైర్యానికి తానే ఆశ్చర్యపోతూ.

"నిజంగా?'' అంది రాధమ్మ.

"నిజం. మీకు అత్తవారింట్లో కాపురం చేస్తున్నంత పెద్ద కూతురుందంటే మిమ్మల్ని చూసిన వారెవరూ నమ్మరు'' అని ఆమెలో వచ్చిన మార్పును గమనించాడు.

"నిజానికి లలిత పుట్టినప్పటికి నాకు పధ్నాలుగేళ్లు మాత్రమే."

"అలాగా? ఇప్పటికీ మీకు ఇరవైకంటె ఎక్కువ ఉన్నట్లు కనబడదు'' అని కుర్చీలోంచి లేచాడు పాపారావు.

"ఏమండీ. అంత తొందరగా అంగడి తెరవాలా?'' అంది రాధమ్మ అతనికి చాల దగ్గరగా జరిగి.

"తెరవకపోతే వ్యాపారం ఎలా నడుస్తుంది?'' అన్నాడు.

రాధమ్మ వళ్లు పులకరింతలను అనుభవిస్తూ, "సాయంత్రం అయినా త్వరగా రండి. ఒక్కర్తినీ ఉండాలి.'' అన్నది.

"రాత్రి ఎనిమిది గంటలవరకు అంగడి మూయను కదా''

"నాకోసం ఒకరోజు అంగడి మూస్తేనేం'' అన్నది రాధమ్మ గుసగుసలాడే గొంతుకతో.

"సాటి వర్తకు లేమనుకుంటారు? ఇక్కడ ఇరుగు పొరుగువారేమనుకుంటారు?''

"వాళ్ల మొగంలెండి. రాత్రి అంగడి మూసిన వెంటనే రండి. మీకోసం బాగా భోజనం సిద్ధం చేసి ఉంచుతాను'' అన్నది రాధమ్మ పాపారావు షర్టుకాలరు పట్టుకుని.

"మరీ భార్యకుమల్లే భోజనం గొడవ పెట్టుకోకండి. అంత రాత్రప్పుడు మీ ఇంట్లో భోజనం చేస్తే పొరుగువాళ్లేమనుకుంటారో ఆలోచించారా?'' అన్నాడు పాపారావు.

"ఎంత భయస్తులండీ మీరు!'' అన్నది రాధమ్మ పాపారావు చెంపలమీద మెల్లగా కొడుతూ.

"నే నింక అంగడికి పోవాలి'' అన్నాడు పాపారావు.

రాధమ్మ ఖాళీ కప్పు, ఫ్లాస్కు తీసుకుని పోయింది.

ఆరోజు పాపారావు మానసికంగా చాలా హైరాన పడ్డాడు. ఏమిటీ రాధమ్మగారు! ఎంత ధైర్యస్థురాలు! భర్త వూర్లో తిరిగేవాడయినంతమాత్రం చేత 'చిరుతిళ్లు' తినాలా? తనకోసం ఎన్నాళ్లనుంచి గాలం వేస్తున్నదో? ఇదివరకు శ్రావణ మాసాలలో తన తల్లి, తండ్రి తనతో ఉండేవారు. ఇప్పుడు వాళ్లు పరమ పదించడంతో తాను సులువుగా దొరికిపోయాడు. ఈ మహాతల్లి ఎంతమందిని ఉద్ధరించిందో? తనకు ఎన్ని వరాలు ప్రసాదిస్తుందో. ఆ వూహ మనస్సులోకి రాగానే గడగడలాడిపోయాడు. ఆ రాత్రి హొటలు భోజనం చేసి మళ్లీ అంగడికే వచ్చి పడుకున్నాడు క్రొత్త జంబుఖానామీద క్రొత్త తలగడా వేసుకుని.

ఉదయం మాత్రమే ఇంటికి వెళ్లాడు.

రాధమ్మ కిటికీలోంచి ఖాండ్రించి ఉమ్మింది.

అక్కడనుంచి పాపారావు రోజూ రాత్రిళ్ళు అంగడిలోనే పడుకుని శ్రావణ మాసాలు గడిపేవాడు.

* * *

అదీ కథ, రాధమ్మంటే పాపారావుకిగల ద్వేషానికి కారణం. అందుచేతనే పదకొండేళ్లు గడచినప్పటికీ రాధమ్మ పేరు చెబితే పాపారావు మండిపడ్డాడు.

"అరుగుమీద ఒక్కడివే కూర్చున్నావేం మామయ్యా'' అంటూ అప్పుడే సినిమానుంచి వచ్చిన వసంత పలకరించింది.

దానితో పాపారావు గతజల సేతుబంధనంమాని వర్తమానంలోకి వచ్చాడు.

అబ్బ! వెన్నెట్లో పదహారు వసంతాలు చూచిన వసంత ఎంత సొగసుగా కనిపిస్తోంది! ఈ వసంతేనా అయిదు సంవత్సరాల క్రితంవరకూ తన ఒళ్లో కూర్చునేది!

వసంత మెరుపులాగ ఇంట్లోకి పోయింది.

"అత్తయ్య లోపలికి రమ్మంటోంది మామయ్యా'' అని వసంత పిలిచింది.

నాంచారమ్మ దగ్గర ఎవరు చిన్నపిల్లలున్నా తనతో నేరుగా సంభాషణ మానేస్తుంది. రెండు నెలల క్రితంవరకు నాంచారమ్మ అక్కకొడుకు ఆరేళ్లవాడు శంకర్ పాపారావు ఇంట్లో ఉండేవాడు. "మీ చిన్నాన్నని భోజనానికి రమ్మను'' "మీ చిన్నాన్నని స్నానం చేయమను'', "మీ చిన్నాన్నని అది తెమ్మను, ఇది తెమ్మను'' అని కబురంపిస్తూ ఉంటుంది. ఒక్కొక్కప్పుడు "చిన్నాన్నని'' అనడం మానేసి "మీ నాన్నని భోజనానికి పిలువు'' అని చెబితే వాడు తెల్లమొహంవేసేవాడు, మరి వాళ్ల నాన్న అక్కడలేడుకదా అని.

పాపారావు కోపం కొంతవరకు చల్లారింది. "వస్తున్నాననిచెప్పు వసంతా'' అని బయలుదేరాడు పాపారావు.

* * *

వంటింట్లో నాంచారమ్మా వసంతా భోజనం చేస్తున్నారు.

# రాజా స్నో

మీకు, మీ కుటుంబానికంతకు, ఏ ఋతువులో, ఏ వాతావరణములోనైనా ఆదర్శమైన సౌందర్య సాధనం - రాజా స్నో.




తేలికగా తట్టలు ఉతుకుటకు: రాజా బార్ సోప్
దివ్యమైన స్నానమునకు: రాజా కస్తూరి సోప్
పెద్ద స్టోరులన్నింటిలో దొరుకును.
మణ్యం & కంపెనీ, బెంగుళూరు





## పుష్పము మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్ని, మీ సరియైన చర్యను గురించిన్ని మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టు కార్డుపైన మీకు ఇష్టమగు ఒక పుష్పము పేరున్ను, మీరు వ్రాయు తేదీ, వేళవివరములున్ను, మీ సరియైన చిరునామాయున్ను వెంటనే వ్రాసివంపండి. జ్యోతిషశాస్త్రములోని రహస్య గణితము మూలముగామేము గుణించి, మీరు కార్డు వ్రాసినతేదీ లగాయతు 12 మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవిత మార్గము, ఏ వ్యవహారములో మీకు జయము కలుగునో, ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, అకస్మాద్ద్రవ్యలాభము మొదలగువానిని గురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు 1.25 న పై. లకు మాత్రము వి. పి గా పంపగలము. (వి పి ఛార్జీలు ప్రత్యేకం) దుష్టగ్రహములేవైనా ఉన్నయెడల శాంతిచేయు విధానం కూడా తెలుపగలము వివరములు మా పూచీపైన పంపబడును మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా లేనియెడల పైకము వాపసు చేయబడును ఒకసారి పరీక్షించండి అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

PT. DEV DUTT SHASTRI, RAJ JYOTHISHI (A.W.P)
P B 86, JULLUNDUR CITY.







# నమ్మిచెడనివారు

పాపారావు పడకటింట్లో పందిరిమంచంమీద పడుకుని ఆలోచిస్తున్నాడు

తనకు అన్నీ ఉన్నాయి సంతానం మాత్రం లేదు అందుచేతనే నాంచారమ్మకీ తనకీ తరచు వాగ్వాదం వస్తుంది. ఏ విషయంమీద వివాదం వచ్చినా అది నాంచారమ్మకు పిల్లలు పుట్టకపోవడానికిగల కారణంమీద చర్చకు దారి తీస్తుంది

"మా వంశంలో గొడ్రాళ్ళు ఎవరూ లేరు. మా అక్కకు కాపురానికి వెళ్ళిన ఏడాదికే కొడుకు పుట్టాడు" అంటుంది నాంచారమ్మ

"మా వంశంలోనూ గొడ్రాళ్ళు లేరు మా అమ్మా నాన్నా గొడ్రాళ్ళు కారుకదా వారి తల్లిదండ్రులు కూడా గొడ్రాళ్ళు కారు" అని పాపారావు అంటూ ఉంటే నాంచారమ్మ పక్కున నవ్వింది.

కాస్సేపు ఆగి, "ఏడ్చినట్టే ఉంది మన తెలివి. మన పూర్వులు గొడ్రాళ్ళు అయితే మనం ఎట్లా పుట్టి ఉండేవాళ్ళం" అంటాడు పాపారావు.

ఇద్దరూ నవ్వుకుంటారు

కొన్నాళ్ళు నవ్వుకున్నారు కాని అది సమస్యగానే మిగిలిపోయింది పాపారావుకి తనకు సంతానం లేకపోతే తద్దినాలు ఎవరు పెడతారు? తద్దినాలు పెట్టడానికి దత్తత చేసుకోవచ్చును అరడజను పిల్లలున్న తన వదినగారు ఒక పిల్లవానిని దత్తత ఇవ్వడానికి రెడీగా ఉన్నారు కాని దత్తపుత్రుణ్ని సొంత పుత్రుడుగా నాంచారమ్మ స్వీకరించగలదేమోగాని, తనకు తృప్తి లేదు

ఇంతకీ నాంచారమ్మకు ఎందుకు సంతానం కలుగకూడదు? కారణం తనలోపమా? ఆమెలోపమా? డాక్టరుచేత పరీక్ష చేయించుకోడానికి అతనికి ఇష్టం లేదు ఆమె లోపం లేదని డాక్టరు చెబితే తన లోపం అని తేలిపోతుంది. అది నలుగురికీ తెలిస్తే ఎంత అవమానం! డాక్టరు సహాయం లేకుండా తన లోపం ఉందా అనే విషయం తేల్చుకోవాలి. అది ఎట్లా సాధ్యం రాధమ్మలాంటివారితో తేల్చుకోవడం అసాధ్యం

"ముందుగదిలో మనమంచం వేయనా అత్తయ్యా" అని అప్పుడే వంటింట్లో పని ముగించుకుంటున్న నాంచారమ్మతో వసంత అంటున్నది

తన సమస్యకు పరిష్కారం మెరుపులా తోచింది పాపారావుకి

ఛా! ఎటువంటి ఆలోచనలు! తనమీద భరోసా ఉంచి ఎదిగిన పిల్లను తన ఇంట్లో అప్పచెప్పిన గంగమ్మకు ద్రోహం చేయడమా?

"ముందు గదిలో మంచం, పక్కా వేశాను అత్తయ్యా" అన్నది వసంత మధ్యగదిలోకి అడుగు పెడుతూ

పాపారావు పందిరిమంచంమీద గోడవైపు తిరిగి పడుకున్న సంగతి గమనించిన వసంత, "పాపం, మామయ్య పడుకున్నట్టున్నారు" అంది

ఇప్పుడు ద్రోహపు టాలోచనలు చేస్తున్న తాను అమాయకురాలైన వసంత మొగం ఎట్లా చూడగలడు? అందుచేత నిద్రపోతున్నట్లు నటించడమే తనకు శరణ్యం అనుకున్నాడు పాపారావు

నాంచారమ్మ వడమటింటి పని ముగించుకుని

౹ర చెంబుతో నీళ్ళు పట్టుకునివచ్చి మంచంక్రింద ౹డుతూ, "ఏమండీ! నిద్రేనా ఏమిటి?" అంది

"ఆఁ" అన్నాడు పాపారావు నిద్రమత్తు టిస్తూ

"ఏమీలేదు మంచినీళ్ళు పందిరిమంచంక్రింద ౹డుతున్నాను. ముందుగదికీ ఈ గదికీ మధ్య ౹న్న తలుపు గడియ వేస్తున్నాను ఏమైనా కావ స్తే పిలవండి తీస్తాను" అన్నది నాంచారమ్మ ౹ందు గదిలోకిపోతూ.

రెండు గదులకీ మధ్యఉన్న తలుపు గడియ సింది నాంచారమ్మ ఎందుకేనా మంచిదని ఒక ౹ళం కప్ప కూడా నొక్కి తాళంచెవిని తన రవికలో ౹చుకుంది

"రక్షించావు భగవంతుడా! రక్షించావు నాంచారీ" ని మనస్సులో అనుకున్నాడు పాపారావు

పాపారావుకి తనమీద తనకే అసహ్యం వేసింది మాత్రం భరోసా కాపాడగలిగే మనస్సు తనకు నందుకు సిగ్గుపడ్డాడు రేపే తాను డాక్టరు గ్గరకు వెళ్ళి పరీక్ష చేయించుకోవాలని నిర్ణ ౹ంచుకున్నాడు.

ముందు గదిలో వాళ్ళు ఇంకా నిద్రపోలేదు దో మాట్లాడుకుంటున్నారు పాపారావు శ్రద్ధగా ౹ంటున్నాడు

"పాపం మామయ్య అప్పుడే నిద్రపోయారేం ౹త్తయ్యా" అని వసంత అడుగుతున్నది

"పగలల్లా అంగట్లో కూర్చుంటారుకదమ్మా ౹ందుచేత ఇక నువ్వు పడుకో అమ్మా నాకు నిద్ర ౹ంచుకొస్తున్నది" అన్నది నాంచారమ్మ

"పడుకుంటామగాని అత్తయ్యా మధ్యాహ్నం లేడీ ౹క్టరమ్మ దగ్గరకు వెళ్ళివచ్చాముకదా డాక్టరమ్మ ౹రు చెప్పిన సంగతి మామయ్యకు చెప్పావా?" ౹న్నది వసంత

"చెప్పడానికి ఆయన వీలు చిక్కనిస్తేకదా ౹ప్పడం ఇంటికి వచ్చిన దగ్గరనుంచి ఏదో ఒక ౹ని గురించి వాదించుకోవడంతోనే సరిపోయింది ౹కటి రెండుసార్లు చెప్పడానికి సందర్భం వచ్చినప్ప ౹కీ పాపిషి దాన్ని వెర్రికోపంలో చెప్పకుండా ౹చాను" అన్నది నాంచారమ్మ

"పోనీ అత్తయ్యా, ఇప్పుడు నిద్రలేపి చెప్పేయ కూడదూ" అన్నది వసంత

"ఆయన అలసి ఉంటారు నిద్రపోనిద్దాం ప్రొద్దున్న చెబుతానులే" అన్నది నాంచారమ్మ

"భలేదానివే అత్తయ్యా ఇంత మంచి కబురు చెప్పకుండా దేనిగురించి మాట్లాడుకున్నారో నాకు ఆశ్చర్యంగా ఉంగి నీ వరసచూస్తే పురిటి సమయం వచ్చేవరకూ ఆయనకు తెలియనిచ్చేటట్లు లేవు" అంది వసంత కొంటెగా

పాపారావు బ్రహ్మానంద భరితుడయ్యాడు భగ వంతునికి కృతజ్ఞతలు తెలుపుకొన్నాడు

"పడుకోవే, కొంటెదానా చిన్ననోటికి పెద్ద కబుర్లు నువ్వూనూ" అని నిద్రమత్తుతో మంద లిస్తున్న నాంచారమ్మ కంఠస్వరంలో పాపారావు పదిహేనేళ్ళక్రితం పెళ్ళికూతురుగాఉన్న నాంచా రమ్మని చూశాడు. ★


**ఉత్తమ చికిత్స**

ఏకారణముల చేతనైనా దాంపత్య సౌఖ్యం అనుభవించ లేని వారు వెంటనే 15 పైసల స్టాంపుతో మమ్ములను సంప్రదించండి.



డా. ఎ. పూర్ణచంద్రరావు,
N D F.N F-U (Ceylon) R A M.P
సెక్సు స్పెషలిస్టు,
పూర్ణాపిక్చర్సువద్ద గాంధినగరం, విజయవాడ3

**పుస్తకములు**

5 పుస్తకముల సెట్టు రు 3-50

(1) కొక్కోకశాస్త్రం (2) సుహాగ్రాత్ (3) చుంబన పద్ధతులు, (4) 84 ఆసనములు, (5) రహస్యఫోటో ఆల్బం ఒక్కొక్క పుస్తకం రు 2/-. పోస్టేజి, ప్యాకింగ్ అదనం. ఇంగ్లీషులో వ్రాయండి.

SULEKHA BOOK DEPOT(55)
PHAPALA, ALIGARH.

**ఉత్తమశ్రేణి సెక్సుపుస్తకాలు**
(పెద్దలకు మాత్రము)

సెక్సు అట్లాస్ – 325 పటములు గలది రు. 5/- 88 పటములతో కోక్ శాస్త్రము రు 5/- 100 పటములతో వైవాహిక జీవితం రు 5/- రంగుల పడకగది ఫోటోలు 3 భాగములు రు 6/- ప్రతి పుస్తకమునకు పోస్టేజి రు 1-25 అదనం ముందురగా పంపవలెను వి పి పి పద్ధతిలేదు

SULEKHA TRADERS (APS 6)
Beat No 13 ALIGARH

**సలహా**

కోల్పోయిన ఆనందం, బలం, శక్తిని తిరిగి యిచ్చేందుకు ఆహ్లాదకరమైనది నరాల బలంకు పైపూతకు వాడే తైలం. 1 సీసా రు 11-50 స్పెషల్ రకం అర్జంటు గుణంకు రు 27/- ఎడ్వాన్సు పంపుతూ జవాబుకు కవరు పంపాలి.

డాక్టర్ రత్నం సన్స్,
Sex Specialists (Estd 1904)
ఆజంపురామార్కెట్ వద్ద, మలకపేట బిల్డింగ్సు
హైదరాబాద్-24 (ఆంధ్రప్రదేశ్)







కండ్ల
అందానికి
రక్షణకు

**దర్‌బార్ కాజల్**
కాటుక (రిజిష్టర్డు)

తయారుచేయువారు –
రాంబీర్ కంపెనీ, బొంబాయి-4.